క్లుప్తంగా

స్టాఫ్‌నర్స్, ఆర్ట్ టీచర్ పోస్టులకు దరఖాస్తులు

అశ్వారావుపేట: అశ్వారావుపేట మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో స్టాఫ్ నర్స్, ఆర్ట్ టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం చదివిన వారు స్టాఫ్‌నర్స్ పోస్టుకు, టీటీసీ ఆర్ట్స్ లేదా సంబంధిత విభాగంలో ఆర్ట్ కోర్సు అభ్యసించిన వారు ఆర్ట్ టీచర్ పోస్టులకు అర్హులన్నారు. ఈనెల 14నుంచి 17వరకు పాఠశాల పనివేళల్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

రేపు దివ్యాంగులకు బస్ పాస్‌లు

దమ్మపేట: దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో బుధవారం దాతల సహకారంతో దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లను జారీ చేయనున్నట్లుగా సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బస్సు పాస్‌లు కోసం దివ్యాంగులు సదరం ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో రావాలని కోరారు.

మోతెగడ్డను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు: గోదావరి నది మధ్యలో ఉన్న మోతెగడ్డ వీరభద్రస్వామి ఆలయం, పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లాకు పర్యటనకు వచ్చిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. గోదావరి మధ్యలో కాకతీయులు నిర్మించిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశముందని తెలిపారు.

బదిలీ ఉద్యోగికి సన్మానం

భద్రాచలంటౌన్: భద్రాచలం ఐటీడీఏ రెవెన్యూ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై పాల్వంచ ఎన్‌డీసీ కార్యాలయానికి వెళ్తున్న సులోచనను కార్యాలయ యూనిట్ అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సమావేశ ఏపీఓ డేవిడ్ రాజ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీ భాస్కర్, అలివేలు మంగతయారు, శ్రీనివాస్, ఆదినారాయణ, మాధవి, సంధ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

ములకలపల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణా మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కార్యదర్శి బుగ్గా వెంకట నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్సీ ఎదుట ధర్నా నిర్వహించి, సీసీఓ శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీత, పాట్బా కృష్ణవేణి, కొడిమె రాజమ్మ, అన్నవరపు ఇందిర, నీలమ్మ, మంగమ్మ, కణితి రాములమ్మ, భద్రమ్మయ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు అవగాహన

బూర్గంపాడు: గ్రామీణ వైద్యులు అర్హతకు మించి వైద్యం అందించవద్దని డీఈఎంఓ ఎండీ ఫీయాజుద్దీన్ సూచించారు. మోరంపల్లిబంజర పీహెచ్‌సీ పరిధిలోని గ్రామీణ వైద్యులకు సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులకు చికిత్సలు మాత్రమే అందించి, ప్రభుత్వాస్పత్రులకు రిఫర్ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోను క్లిష్టమైన కేసులకు వైద్యం అందించవద్దని సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీసాహితి, సిబ్బంది సోమ్లానాయక్, జీతు, రవి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

పే డేల సంఖ్య పెంచాలి

మణుగూరుటౌన్: పేడేల కుదింపు వల్ల ఆపరేటర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని, సమస్యను పరిష్కరించాలని ఇఫ్టూ ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌ఓటూ జీఎం శ్యాంసుందర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకుడు ఎస్‌డీ నాజర్‌పాషా మాట్లాడుతూ.. వచ్చే వారం నుంచి పేడేల సంఖ్య పెంచాని విన్నవించారు. మరోవైపు, ఏరియా ఆస్పత్రి క్యాజువాలిటీలో ఏసీలకు మరమ్మతులు చేపట్టాలని ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకుడు మంగీలాల్ పాల్గొన్నారు.

సిబ్బందిని నియమించాలి

గుండాల: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయాలని, మందుల కొరత లేకుండా చూడాలని నవచైతన్య యువజన సంఘం నాయకులు ఆజాద్, అశోక్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వెంకన్న, నవీన్, సునీల్, ఉదయ్, సోహెల్, వెంకటేష్, సంతోష్, సతీష్, వరుణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇసుక దందా!

- రేయీపగలు అక్రమ రవాణా
- అడ్డుకుంటున్న స్థానికులపై దాడులు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

అశ్వారావుపేటరూరల్: ఇసుక దందా జోరుగా సాగుతున్న పట్టించుకునే వారు లేకుండా పోతున్నారు. గిరిజన గ్రామాల్లోని వాగుల ద్వారా రాత్రి, పగలు తేడా లేకుండా ట్రాక్టర్ల ద్వారా టన్నుల కొద్ది ఇసుక అక్రమంగా రవాణా చేస్తుండగా, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

అశ్వారావుపేట మండలం ఖమ్మంపాడు, నారాయణపురం, అనంతారం, నెమలిపేటతోపాటు మరికొన్ని గ్రామాల పరిధిలో వాగుల్లో ఉన్న ఇసుకను పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా కొంతమంది అక్రమార్కులు తరలించుకుపోతున్నారు. పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక రవాణా కోసం బారులు తీరుతున్నాయి. ఆయా ట్రాక్టర్ల ద్వారా నిత్యం అశ్వారావుపేట, చుట్టు పక్కల గ్రామాలకు ఏలాంటి అనుమతులు లేకుండానే తరలిస్తున్నారు. ఆ ఇసుకను ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.3వేల దాకా వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు.



ఖమ్మంపాడు వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు

ప్రభుత్వ ఆదాయానికి గండి..

ఆయా వాగుల నుంచి ప్రతి రోజు వంద నుంచి 120 ట్రిప్పుల ఇసుక అక్రమంగానే తరలిపోతున్నాయి. ఇలా ఒక రోజు వ్యవధిలోనే రూ.3లక్షల నుంచి రూ.4లక్షల విలువైన ఇసుక విక్రయాలు సాగుతుండగా ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి పడుతోంది. రాత్రి సమయంలో గిరిజనులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే వ్యాపారులు దాడులకు సైతం దిగుతుండటం విశేషం. దీనికి గత నెలలో అనంతారం గ్రామంలో జరిగిన దాడి ఘటనలో ఓ తాజా, మాజీ సర్పంచ్‌పై ఇసుక వ్యాపారి చేసిన దాడి ఘటనే నిదర్శనం. కాగా ఇసుక రవాణా చేసే కొంతమంది వ్యాపారులు ముందుగానే ఓ శాఖ అధికారులకు మాముళ్లు సమర్పించి, అనధికారికంగా అనుమతులు పొందుతున్నట్లు ప్రచారం. దీంతో ఆ శాఖ అధికారులు ఇసుక దందాపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల నిరసన

మణుగూరుటౌన్: మద్యం సేవించకపోయినా సేవించినట్లు చూపుతున్న బ్రీత్ అనలైజర్ మిషన్ మార్చి, అకారణంగా సస్పెండ్ చేసిన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం అద్దె బస్సు డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. అధికారుల వైఖరి నిరసిస్తూ రెండు షిఫ్టులకు చెందిన 76 మంది విధులకు గైర్హాజరయ్యారు. డిపో ఎదుట నిరసన తెలిపారు. దీంతో ఉదయం మణుగూరు నుంచి 7గంటలకు హైదరాబాద్, ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం వైపు వెళ్లాల్సిన 32 అద్దె బస్సులు నిలిచిపోయాయి. కార్మికులకు ఇఫ్టూ నాయకులు మిడిదొడ్డి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. నిరసన నేపథ్యంలో సీఐ సతీష్‌కుమార్, ఎస్ఐ మేడ ప్రసాద్‌లు డిపోకు చేరుకుని మెనేజర్ శ్యాంసుందర్, ఆర్ఎంవీలతో మాట్లాడారు. బ్రీత్ ఎనలైజర్ విషయంపై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆపై కార్మికులతో మాట్లాడి సముదాయించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఐ హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు నిరసన విరమించారు. కాగా, ఉదయం 7గంటలకు కదలాల్సిన సర్వీసులు 10గంటల దాకా కదలకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

అధికంగా వసూలు చేస్తే చర్యలు



మీ సేవ కేంద్రం నిర్వాహకురాలితో మాట్లాడుతున్న తహసీల్దార్

కరకగూడెం: మీసేవ కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమించి దరఖాస్తుదారుల నుంచి అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోమవారం మండలంలోని అనంతారంలోని మీ సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను, ధరల పట్టికను పరిశీలించి మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖలకు సంబంధించి పలు రకాల సేవలను ప్రజలకు పారదర్శకంగా, సులభంగా, వేగంగా అందించాలన్నారు. అనంతరం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న జీసీసీ భవనాన్ని పరిశీలించి నూతన భవనం కోసం భద్రాచలం ఐటీడీఏ పీఓకు లేఖ రాస్తానని పేర్కొన్నారు. ఆర్ఐ షేక్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ నాయకులతో కలిసి సోమవారం సందర్శించారు. కళాశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆ పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొలిగిపోగు ముసలయ్య, అశ్వారావుపేట అసెంబ్లీ కన్వీనర్ గొట్టిపూళ్ల శ్రీనివాస్, అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట మండలాధ్యక్షులు బాల కిరణ్‌శర్మ, బండారు చందు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న రంగా కిరణ్

బీజేపీ కార్యాలయం ప్రారంభం

ములకలపల్లి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్ ములకలపల్లిలో సోమవారం రిబ్బన్‌కట్ చేసి లాంఛనంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడారు. సబ్బండ వర్గాల అభ్యున్నతే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్ నాయక్, స్టేట్ కౌన్సిలర్ కొలికపోగు ముసలయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, జనసేన మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్, పూనెం నవీన్, పాయం నర్సింహారావు, జర్పుల శివ, శంకర్, వాణి, అరుణ, సునిత, సంధ్య, జ్యోతి, లైలా పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

దుమ్ముగూడెం: మండలంలోని నారయణరావుపేట బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి కంగాల రాకేష్‌ను పాఠశాల హెచ్‌యం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ పండుగల ప్రాముఖ్యత గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయిలో రెండో బహుమతి పొంది ఐటీడీఏ పీఓ రాహుల్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేత అభినందనలు పొందాడు. దీనికి గాను పాఠశాలలో విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు నాగభూషణం, కోటేశ్వరరావు, లక్ష్మి, జయబాబు, రాజు, శివ ప్రసాద్, శ్రీను ,శ్యాం లాల్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

బూర్గంపాడు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిరుపేద మహిళ వైద్యఖర్చులకు బూర్గంపాడులోని అంబేడ్కర్ యూత్ ఆర్థికసాయమందించింది. చర్ల మండలం మేడువాయికి చెందిన గద్దల లక్ష్మి ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆమె వైద్యఖర్చులకు సోమవారం రూ.5వేల ఆర్థికసాయమందించారు. తోకల మోహన్‌రావు, కేసుపాక సీతారాంబాబు, క్రాంతికుమార్, రామకృష్ణ, తోకల దుర్గాప్రసాద్, పి.ప్రకాశ్, కనుకు శ్రీనివాస్, బొక్కా రాంబాబు పాల్గొన్నారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలి



సభలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్

చర్ల: కార్మిక వర్గానికి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ చర్ల మండల 12వ మహాసభ సోమవారం చర్లలో జరిగింది. ముందుగా మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్మిక సంఘ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభలో మాట్లాడుతూ.. అసంఘటిత రంగంలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులను, ఉద్యోగులు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో కార్మికుల అభ్యున్నతికి నిధులు కేటాయించకపోవడాన్ని విమర్శించారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు కార్మికులకు కనీస వేతనం నెలకు కనీసం రూ.26 వేలు చెల్లించాలని, లేబర్ కోడ్‌లను కేంద్రం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, బీకేఎంయూ జిల్లా కార్యదర్శికల్లూరి వెంకటేశ్వరావు, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రావులపల్లి రవికుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి వెంకటేశ్వరావు, జిల్లా కార్యదర్శి వి.మల్లిఖార్జున్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి బూక్యా శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శి బదిలీ

అశ్వాపురం: అశ్వాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణచైతన్య ఇల్లందు మండలం రాగబొయిన గూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశం బదిలీపై వచ్చారు. కృష్ణచైతన్య తన పనిచేసినంత కాలం మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందారు.

వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి: ఎర్రగుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల కేంద్రం అన్నపురెడ్డిపల్లిలో వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక 43 మందిని పరీక్షించి, అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాశరావు, వైద్య సిబ్బంది కోటేశ్వరరావు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని ఆసుపాక, పాకలగూడెం గ్రామాల్లో సోమవారం వినాయకపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాందాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గామాల్లో పరిసరాలను పరిశీలించి, దోమల నివారణ, జ్వరాలపై అవగాహన కల్పించారు.

డ్రాయింగ్ పోటీలు

ములకలపల్లి: మండలపరిధిలోని తిమ్మంపేట ప్రాథమిక విద్యార్థులకు సోమవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు కొల్లి ఫౌండేషన్ నిర్వాహకులు కల్పనాచౌదరి బహుమతులను అందజేశారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, హెచ్‌ఎం శంకర్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఏఐఎస్ఎఫ్ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విద్యారంగ సమస్యల పట్ల అంకితభావంతో పోరాటాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కొక్కిరేణి అశోక్ కుమార్, కంభంమెట్టు శ్రీనివాస్ కవిటపూ మహేష్, సీతారామరాజు, విద్యార్థులు సురేష్, రాజు, భరత్, కుమార్ సంధ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గుండాల: స్థానిక గురుకుల పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఆయా సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గురుకులంలో 650 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తుండగా కేవలం 9 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయని, నీటి కొరత ఉందని అన్నారు.

అండగా ఉండాలి

దుమ్ముగూడెం: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థి కుంజా దీపక్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థికసాయం అందించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లూరు, ఆదివాసీ సంఘాల ఐక్యకార్యచరణ గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావులు సోమవారం వేరువేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల చుట్టూ ఉన్న ప్రహరీ ఎత్తు పెంచేలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

ర్యాపిడ్ ఫీవర్ సర్వే

చర్లరూరల్: చర్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైద్యశాఖ సిబ్బంది సోమవారం ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరాలు సోకిన వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి వైద్య చికిత్సలు తీసుకోవాలని కోరారు. పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు.

మంచం పట్టిన భగత్‌సింగ్‌నగర్

ములకలపల్లి: మండలకేంద్రానికి కూతవేటు దూరంలోని భగత్‌సింగ్‌నగర్ వాసులు విషజ్వరాలతో అల్లాడుతున్నారు. ప్రతి ఇంటిలోనూ జ్వరపీడితులే ఉన్నారు. విషజ్వరాలతో బాధపడుతున్న ప్రజలు పాల్వంచ, కొత్తగూడెంలలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరికొందరు ఇళ్లవద్దనే ఆర్ఎంపీలచే వైద్యం చేయించుకున్నారు. ఒళ్లు, కీళ్ల నొప్పులతో విపరీతమైన చలిలో జ్వరం వస్తోందని జ్వరపీడితులు చెబుతున్నారు. గ్రామంలో సుమారు 30 మంది వరకూ జ్వరం బారిన పడినట్లు గ్రామస్తులు చెపుతున్నారు. వెంటనే ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తున్నారు.

నీరు మార్పే కారణమా?

కాగా, గ్రామంలో ఈ మేతాదులో జ్వర కేసులు నమోదు కావడానికి తాగునీటిలో మార్పులే కారణమని స్థానికులు వల్లే జ్వరాలు ప్రబలుతున్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో డైరెక్ట్ పంపింగ్ స్కీం ద్వారా తాగునీటి సరఫరా జరిగేదని, గత కొంతకాలంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి నీళ్లు ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. ట్యాంక్ నీళ్లు తాగితే దద్దుర్లు వస్తున్నాయని, ఈ నీటి వల్లే విసజ్వరాలు బారిన పడుతున్నామని చెబుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



జ్వరంతో బాధపడుతున్న మోట సత్యవతి

రైల్వే లైన్ విస్తరణతో అభివృద్ధి

బూర్గంపాడు: కేంద్ర ప్రభుత్వం పాండురంగాపురం రైల్వేస్టేషన్ నుంచి మల్కనగిరి వరకు రైల్వేలైన్‌ను విస్తరించేందుకు ఆమోదం తెలపటంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బూర్గంపాడు మండలంలోని పాండురంగాపురం రైల్వే స్టేషన్ వద్ద సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేసి మాట్లాడారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, నరేంద్రబాబు, చింతలచెరువు శ్రీనివాసరావు, భూక్యా సీతారామ్‌నాయక్, నిడదోలు నాగబాబు, గుగులోత్ బాలునాయక్, మధుసూధన్, బీరక సాయిశ్రీను, పొల్లోజు క్రాంతిచారి,లింగంపల్లి రమేష్, కుంజా రామకృష్ణ, గంధం నాగేంద్రప్రసాద్, నర్సదాసు, రవిపటేల్ పాల్గొన్నారు.



ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఉద్యోగ భద్రత కల్పించాలి

దుమ్ముగూడెం: సమగ్రశిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్రశిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రం దగ్గర కుటుంబ భారాన్ని మోయలేక ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన సమగ్రశిక్ష ఉద్యోగస్తులకు సంతాపం తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమగ్రశిక్ష ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేయాలని, అప్పటి వరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, రూ.5లక్షల ఆరోగ్య బీమా, రూ.10లక్షల జీవిత బీమా, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.10 లక్షలు ప్రయోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. కాక జయరావు, కొమరం ముద్దరాజు, కల్లూరి తులసీరామ్,గుండి దుర్గారావు, కంచర్ల ఆశీర్వాదం, గద్దల సతీష్, పాయం రామలక్ష్మి, భవానీ, రాగిణి తదితరులు పాల్గొన్నారు.

గుండాల: వివిధ పాఠశాల్లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు రాజశేఖర్, శ్రావణ సంధ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు సోమవారం స్థానిక ఎంఆర్‌సీ వద్ద నివాళ్లర్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనాలతో పాటు, పని తీవ్రత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, విజయ, నర్సమ్మ, సురేష్, బేబి, నాగమణి, నామ్‌కు, రజిత, పద్మా, భారతి, ఆశా, లక్ష్మి, పార్వతి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం టి.దశరథ్ డిమాండ్ చేశారు. ములకలపల్లిలో సోమవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీను, జిల్లా జేఏసీ కమిటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ నాయక్, కస్తూర్బా ఎస్‌ఓ సక్కుభాయి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ చొరవతోనే ‘సీతారామ’



మంగపేట పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలిస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

ములకలపల్లి: మాజీ సీఎం కేసీఆర్ చొరవతోనే సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణం జరిగిందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలోని లక్షలాది ఎకరాలకు సాగు నీరందించమే లక్ష్యంగా సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందని తెలిపారు. పనులు చివరి దశకు చేరినా ఎన్నికలు రావడంతో ఆగిపోయాయని చెప్పారు. కాగా, పాలకులు మండలంలో అసంపూర్తి వంతెనలు, పారిశుద్ధ్య లోపాన్ని విస్మరించారని మెచ్చా విమర్శించారు. అనంతరం మంగపేట పీహెచ్‌సీ అదనపు భవనాన్ని పరిశీలించిన ఆయన.. ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు సున్నం నాగమణి, శనగపాటి మోహరమణి, బైటి రాజేశ్, కొండ్రు సుందర్ రావు, శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, పుష్పాల చందర్‌రావు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

దమ్మపేట: మండల పరిధిలోని గుండుగులపల్లి పంచాయతీ రెడ్యాలపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోందని, నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జారే

పంచాయతీ కార్మికుల సమ్మె

గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఒక్కరోజు సమ్మె చేపట్టారు. సంబంధిత అధికారుల కార్యాలయాల ఎదుట నిరసన తెలిపి వినతిపత్రాలు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు అందించి, 6 నెలల బకాయిలు విడుదల చేయాలని కోరారు. పర్మినెంట్ చేసి, అర్హులైన కార్మికులను పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. జీఓ నం.51ను సవరించి, విధుల్లో చనిపోయిన కార్మికులకు రూ.10లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంఅర్బన్: ఆర్డీఓ దామోదర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు



అశ్వారావుపేటరూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



మణుగూరుటౌన్: సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న నెల్లూరి నాగేశ్వరరావు

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24